మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 26 మే 2024 పేజీలు 8

# నాణ్యమైన విత్తనాలతోనే ..
# మంచి దిగుబడులు సాధ్యం

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాలు నాటితే పంట కోసం నాలుగైదు నెలలు పొలంలో కష్టపడి ప్రయోజనం ఉండదన్నారు. అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమానికి వచ్చిన రైతులందరూ తమ గ్రామంలోని మిగతా రైతులకు కూడా ఇక్కడ తెలియజేసిన అంశాలు చెప్పి అందరూ మంచి పంటలు సాగు చేసుకునేలా సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఏ డి ఓ సంగీతలక్ష్మి, ఏవో ప్రతాప్ కుమార్, ఏఈఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

## - వారం రోజులపాటు గ్రామాల్లో స్వచ్ఛత కనిపించేలా పారిశుద్ధ చర్యలు చేపట్టాలి
## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** శనివారం కలెక్టరేట్‌లోని వీసీహల్‌లో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసికలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించడం లేదని, గ్రామ ప్రధాన రహదారులపై మురుగు నీరు నిల్వ ఉంటుందన్నారు. వారంలో ఎన్ని సార్లు రోడ్లను శుభ్రం చేస్తున్నారని కార్యదర్శులను అడిగి తెలుసుకు న్నారు. పులిమామిడి, నర్వ మండల కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్ల పైనే ఉంటున్నాయన్నారు. మరికల్ మండల కేంద్రంలోనూ అదే పరిస్థితి కనిపిస్తుందన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, రోడ్ల మీదనే మురుగు నిల్వ ఉంటుందన్నారు. స్వయంగా తానే చూశానని, ఇంతకీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారా అని నిలదీశారు. ఎక్కడా మొక్కలు కూడా సరిగ్గా లేవని తెలిపారు. నేటి నుంచి వారం రోజులపాటు గ్రామాల్లో స్వచ్ఛత కనిపించేలా పారిశుద్ధ చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆయన ఆదేశించారు. కొన్ని మండల కేంద్రాలలో రోడ్ల మధ్యలోనే హైమాస్ట్ లైట్లు, విగ్రహాలను ఏర్పాటు చేశారని, అలా చేస్తే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని, విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తున్నారని, ఇకపై నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తప్పుడు అనుమతులు ఇవ్వొద్దన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో గ్రామాల్లో పరిశుభ్రత పనులు కొనసాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీఓ, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికలో
# రైతులు జాగ్రత్తలు పాటించాలి

## - వ్యవసాయ అధికారిని తనూజ - విత్తనాల డీలర్ షాపు తనిఖీ




**వంగూరు మేజర్ న్యూస్.** రైతులు విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని తనూజ అన్నారు. శనివారం మండల కేంద్రముతో పాటు పోల్కంపల్లి ఉప్పలపాడు రంగాపూర్ కొండా రెడ్డిపల్లి గ్రామాలలో విత్తనాలు కొనే ముందు రైతులు తీసుకునే జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారిని తనూజ మాట్లాడుతూ రైతులు విత్తనాలను అధికృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని రైతులు తీసుకున్న విత్తనాలకు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. పత్తి విత్తన ప్యాకెట్లపై గల ముద్రలను జాగ్రత్తగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. మండల కేంద్రంలోని విత్తనాల డీలర్ షాపును ఎస్సై మహేందర్ పోలీసు సిబ్బందితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేయడం జరిగింది.



# నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## - విత్తనాలు, ఎరువుల డీలర్ షాపుల్లో రిజిస్టర్లు, బిల్ బుక్కులు పక్కగా నిర్వహించాలి
## - రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి
## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాణ్యత లేని నాసిరకం విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తే నిత్యావసర వస్తువుల చట్టం 1955, వ్యవసాయ సాంకేతిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ అధికారులకు వానాకాలం -2024 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని, వారికి వ్యవసాయ అధికారులు కావచ్చు, డీలర్లు కావచ్చు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సేంద్రియ ఎరువులు అయిన మొలాసిస్ ఆధారిత ఎరువులు, పచ్చరొట్ట, చెరువు మట్టి వంటి ఎరువులు అధికంగా వాడి భూసారం పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంట వేయాలి, పాటించాల్సిన పద్ధతులు ఎంటి అనేవి రైతుకు వివరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రతి రైతుతో ఒక అనుబంధాన్ని ఏర్పరుచుకొని గత సంవత్సరం సాగు చేసిన పంట, వాటి దిగుబడి, పొలం యొక్క తీరును తెలుసుకొని లాభసాటి పంట దిగుబడి వచ్చే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరఫున ఖచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని, నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఖచ్చితంగా ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ప్రతి డీలర్ షాప్‌లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, రైతులకు ఎరువుల సరఫరా రిజిస్టర్ లు విధిగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ప్రతి డీలర్ షాప్ ను సందర్శించి రిజిస్టర్ లు పరిశీలించి రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న

మిగతా 2లో



## నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలు రకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని ఇలాంటి వారిని రైతుకు నమ్మవద్దని సూచించారు. విత్తన ప్యాకెట్ పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ లేకుండా ఉన్న విత్తనాలను తీసుకోవద్దని ఎక్కడైనా ఇలాంటి వారు వస్తె వెంటనే కేసులు బుక్ చేయించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన రిజిస్టర్డ్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని ప్రతి ప్యాకెట్ పైన లేబుల్ తో పాటు కంపెనీ పేరు, గడువు పూర్తి తేదీలను పరిశీలించాలని సూచించారు. ప్యాకెట్ సరిగ్గా లేకున్నా, లేబుల్ లో తేడా కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. బీటీ 3 పత్తి విత్తనాలను నిషేధించడం జరిగిందని, ఎట్టిపరిస్థితుల్లో బీటీ 3 విత్తనాలు వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ముఖ్యమైన విషయాల పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తీర్ణాధికారులను సూచించారు. డీలర్లు రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు బిల్లు పైన రైతు పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్‌తో పాటు విత్తన కంపెనీ పేరు, క్రమ సంఖ్య తదితర పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వ్యవసాయ ఎ.డిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్



**చారకొండ మేజర్ న్యూస్ :** శనివారం మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల రహదారిపై పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. వాహనానికి సంబందించిన పత్రాలు వెంట తెలచ్చుకోవాలని అన్నారు. ద్వీచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ దరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్లు భాస్కరచారి, మల్లేష్ ఉన్నారు.

## 28 న "బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, తెలంగాణ జాతి వైతాళికులు, ప్రసిద్ధ పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఈ నెల 28 న " బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ చేయనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల మెట్టుగడ్డలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, గ్రంథావిష్కర్తగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొనాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ** మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన గడిగ రాములు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్‌లు పరామర్శించి వారి రూ. 4 వేల ఆర్థిక సాయం కింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మైసయ్య, బచ్చలకూర శ్రీను, లాలయ్య, రాజు, యం.డి ఆలీ, కుమారు, శ్రీను, వెంకటయ్య, వెంకటయ్య, జంగయ్య పెంటయ్య, మల్లయ్య. జంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై

# న్యాయ విజ్ఞాన సదస్సు

- రైతు నష్టపోయిన పంటకు నష్టపరిహారాన్ని పొందే హక్కు ఉంది
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్






**నారాయణపేట, మేజర్ న్యూస్:** శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదికలో న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ ఢిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్ పాల్గొని రైతుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు నష్టపోయిన పంటకు నష్టపరిహారాన్ని పొందే హక్కు రైతులకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వాలు రైతులకు ప్రత్యేకించి చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలు, హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నంబర్ 15100 కు ఫోన్ చేయడం వలన న్యాయసేవాధికార సంస్థ వాళ్ళు ఉచితంగా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతారని తెలియజేశారు. దామరగిద్ద మండల ఏఈ ఓ. శివజ్యోతి మాట్లాడుతూ రైతుల పండించే పంటల కోసం ప్రత్యేకంగా క్రిమి సంహారక మందులను, పండించిన పంట సంరక్షణ చర్యలను తెలియజేశారు. టీటీడీ న్యాయవాది రఘువీర్ యాదవ్ సదస్సులో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల హక్కు అని తెలిపారు. డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడుతూ రైతులు మందులు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ వున్న షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలని, భూసార పరీక్ష పంటలకు రక్ష, ధ్రువీకరించిన విత్తనాలకు ధృఢమైన పంట దిగుబడి రావాలని తెలిపారు. ఈ సదస్సులో దామరగిద్ద పంచాయతీ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీలోకి అనుచరులతో మధుసూదన్ రెడ్డి



**నవాబుపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు, రైతు బందు సమన్వయ కమిటీ మండల తాజా మాజీ చైర్మన్ చిటికెల మధుసూదన్ రెడ్డి శనివారం తన అనుచరులు రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కుర్వ నర్సింలు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు గొల్ల మాసయ్య, గొల్ల నాగయ్య, యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి, కుర్వ నాగేష్, సంద రవి, సంద రమేశ్,లగిశెట్టి కిరణ్ కుమార్ లతో కలిసి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు.మధుసూదన్ రెడ్డితో పాటు మిగతా నాయకులకు డికె అరుణ పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గవిన్ల రాజు, సీనియర్ నాయకులు యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీను, శివాజీ తదితరులు ఉన్నారు.మధుసూదన్ రెడ్డి చేరికపట్ల మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం కోసమే తాను రాజకీయాలలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలను అందించేందుకు బిజెపి అనుకూలమైన పార్టీ అని భావించి తాను ఆ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## నెట్ బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ చేసిన ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈరోజు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల బాలుర క్రీడామైదానంలో జిల్లా క్రీడా ప్రతిపదిక సంస్థ వారి ఆధ్వర్యంలో శెట్టి వెంకటేష్ ఆదేశాలను సారం నెలరోజుల పాటు నిర్వహిస్తున్న నెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొంటున్న 50 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు విక్రమ్ ఆదిత్య రెడ్డి కోశాధికారి సోహెల్ జిల్లా పరీక్షల విభాగ అధిపతి బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శెట్టి రమేష్ దాత ప్రవీణ్ రెడ్డి ధన్వాడ మండల నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు జే గోవర్ధన్ గౌడ్ ఉపాధ్యక్షులు జే ఆనంద్ గౌడ్ కార్యనిర్వాహక కార్యదర్శి జే సుదర్శన్ గౌడ్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత నెట్ బాల్ శిక్షణను ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని వారు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పిఈటిలు ఉసు రవి రాజేష్ గౌడ్ తిరుమలేష్ రవికుమార్ రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు

## విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** వానాకాలం సీజన్లో అత్యధికంగా సాగుచేసే పత్తి విత్తనాల కొనుగోలులో నకిలీపారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో నీతి రెడ్డి అన్నారు మండలంలోని ఖానాపూర్‌లో శనివారం నకిలీ విత్తనాలను కొనుగోలు చేయకుండా గుర్తింపు ఉన్న డీలర్ల వద్ద రసీదులు తీసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. వివిధ కంపెనీల పేరుతో రైతులకు విక్రయించే పత్తి విత్తనాలు ప్రభుత్వ గుర్తింపు అమ్మకానికి పర్మిషన్ వంటి అన్ని రకాల అంశాలను పరీక్షించి విధిగా కొనుగోలు రసీదును తీసుకొని భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమాయకులైన రైతులకు అంటగట్టినట్లు గుర్తిస్తే వారిపై చట్టరీత్యా కఠినచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు.ఆమెవెంటఏఈఓశారద ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 20వ వార్డు లో కప్పర రాములు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ చిత్తరి ఎల్లమ్మ, శ్రీనివాసులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు, కుటుంబ సభ్యులకు మూడు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా కాలనికి చెందిన కళ్యాణం వెంకటయ్య 25 కిలోల బియ్యం రాములు కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని శ్రీనివాసులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కొండపల్లి గణేష్, చిత్తారి శివ రాములు, చిత్తారి వేణు, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## ఈదురుగాలికి ఎగిరిపడ్డ మిల్లు పైకప్పు

### - నష్ట పరిహారం చర్యలు చేపట్టాలి - ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని చెన్నారం గేటు వద్ద శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఈదురు గాలులకు గేటు సమీపంలో గల లలిత శ్రీ ఉమామహేశ్వర కాటన్ మిల్ రేకులతో పాటు పైకప్పు ఈదురుగాలికి ఎగిరి పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ కాటన్ మిల్‌ను సందర్శించి పరిశీలించారు. ఎమ్మార్వో తో మాట్లాడి జరిగిన నష్టం నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశించారు.

## శిథిల వ్యవస్థలో నీళ్లు ట్యాంకు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని పైపాడు స్టేజిలో వాటర్ ట్యాంకు శిథిల వ్యవస్థకు చేరి ప్రమాదంగా మారింది 37 సంవత్సరాల క్రితం సురక్షిత మంచినీటి పథకం ద్వారా నిర్మించారు ఈ ట్యాంక్ నుండి మద్దూరు కల్కుంట్ల బూడిదిపాడు గ్రామాలకు తాగునీటి సరఫరా చేస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పైపాడు స్టేజి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ రాయచూర్ రహదారి దగ్గరకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు ప్రమాదవశాత్తు ప్రయాణికులు ఉన్నప్పుడు ట్యాంకు కూలితే భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఎంతో ఉందని ప్రజలు అంటున్నారు తక్షణమే అధికారులు స్పందించి శిథిల వ్యవస్థలో చేరిన నీటి ట్యాంక్ ని కూల్చివేసి మళ్లీ అదే స్థానంలో కొత్త వాటిని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఎన్నికల ఓటింగ్ లెక్కింపును సజావుగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జూన్, 4న నాగర్ కర్నూలు జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లెక్కింపును సజావుగా నిర్వహించేందుకు సిబ్బంది తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. నివారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గ కౌంటింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ ల ద్వారా మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది తమ కౌంటింగ్ బాధ్యతలు నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్ లో సిబ్బంది పాటించాల్సిన నియమాలు, కౌంటింగ్ చేసే విధానం పై మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్ కౌంటింగ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ.వి.యం నోడల్ అధికారి పూర్ణచందర్, టేబుల్ సూపర్వైజర్ లు, సహాయకులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవు

### - ఎరువులు, మందుల దుకాణాలను తనిఖీ చేసిన పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు





**లింగాల, మేజర్ న్యూస్:** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువు మందులు అమ్మితే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని ఎస్సై జగన్మోహన్, మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు. పోలీసు,వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన లింగాల లోని విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే వ్యవసాయశాఖ మార్గదర్శకాలను అమలు చేస్తూ నిబంధనలమేర దుకాణాలను నిర్వహించాలని అన్నారు. డీలర్లు తప్పనిసరిగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే అమ్మకాలను సాగించాలన్నారు. నాసిరకం, కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన వారికి విధిగా రశీదులు ఇవ్వాలని అన్నారు. రశీదులో సంబంధించిన విత్తనాలు, ఎరువుల వివరాలు ఇవ్వాలన్నారు. దుకాణంలో రైతులకు అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులను, ధరల పట్టిక బోర్డులను అందరికీ కనిపించే విధంగా పెట్టాలని అన్నారు. స్టాక్ రిపోర్ట్ తప్పనిసరిగా దుకాణంలో నమోదు చేసుకోవాలన్నారు. కాలపరిమితి అయిపోయిన విత్తనాలను అమ్మరాదని, తప్పకుండా ఎరువులను డీపీఓఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా లైసెన్స్ లేకుండా విత్తనాల అమ్మితే సమాచార ఇవ్వాలని సూచించారు. ఎవరైనా లూస్ విత్తనాలు అమ్మిన,వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని పేర్కొన్నారు

# రైతులు విత్తనాల ఎంపికలో మెలకువలు పాటించాలి

### - మండల వ్యవసాయ అధికారినీ మంజుల



**వెల్దండ.** రైతులు విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉంటూఎలుకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మంజుల అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కొట్ర . నగరగడ్డ తండా. పెద్దాపూర్ .బర్కత్ పల్లి. తిమ్మినోనిపల్లి, పోతేపల్లి, గొల్లోని పల్లి గ్రామాలలోనీ రైతు వేదికలలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం2024 సీజన్ కి సంబంధించి విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లడుతూ. రైతులు విత్తనాలను ఆదీకృత (లైసెన్స్ )డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయలని , రైతులు తీసుకున్న విత్తనానికి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని , తీసుకున్న రసీదు పైన విత్తన కంపెనీ పేరు, రకము, లాట్ నెంబర్ , ధర తదితర వివరాలు ఉండేలా చూసుకోవాలనీ. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ కాలం. ముగిసిన తేదీ చూసుకోవాలని. ప్రతి విత్తన ప్యాకెట్ మీద %+జూాజ% నెంబర్ ఉందా లేదా అనే విషయాన్ని చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశాలలో ఆయా గ్రామాల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్. అనిత. గణేష్. రైతులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

### - ఫీజు నియంత్రణ చట్టంపై ఆవశ్యకత రౌండ్ టేబుల్ సమావేశం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టం అమలు చేయాలని అన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి , విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. 15 రాష్ట్రాలలో ఫీజు నియంత్రణ చట్టం అమల్లో ఉందని ,వాటిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫీజు నియంత్రణ చట్టం లేనందున ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసమైన వసతులు లేక టీచర్లు ,పుస్తకాలు, సరైన సమయానికి లేకపోవడంతో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే ఫీజు నియంత్ర చట్టం తేకపోతే రాష్ట్రంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షులు ఈశ్వర్, నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేటలో వీధి కుక్కల స్వైర విహారం...

## - జనం గుండెల్లో భయం భయం.. - పాలనకు పడకేసిన మున్సిపల్ శాఖ అధికారులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం వ్యాప్తంగా ఎక్కడ చూసినా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయి. జిల్లా కేంద్రంలోని శనివారం ఉదయం వీధి కుక్కలు ఒక పంది పిల్లని వెంటాడి చంపి తిన్నాయి. గత కొన్ని రోజుల క్రితం నగరం చివరన శాసన్ పల్లి రోడ్డు పక్కన ఉన్న ఒక రైతు పొలం దగ్గర అప్పుడే పుట్టిన లేగ దూడపై రాత్రి సమయంలో కుక్కలు దాడి చేసి చంపి తిన్నట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నక్క రామయ్యా కాలని కి వెళ్ళే మార్గం లో చిన్న పిల్లలపై పెద్దలపై దాడి చేశాయి. ఈ వీధి కుక్కల ప్రభావంతో చిన్న పిల్లలు ఒంటరిగా ఉంటే దాడి జరిగే అవకాశాలు ఉన్నాయి. రాత్రి వేళల్లో బైక్ పై వెళుతున్న ప్రయాణికులను కరవడానికి వెంబడిస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతుల కు గురవుతున్నారు. అలా జరగకుండా దీనిని వీలైనంత తొందరగా చొరవ తీసుకొని మున్సిపాలిటీ అధికారులు కుక్కల బెడదను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.. కుక్క కాటు బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ఇటీవల కాలంలో మరీ ఎక్కువైన శునకాల దాడులతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఏ వైపుగా ఏ కుక్క దాడి చేస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. బయటకు వెళ్లిన వ్యక్తులు తిరిగి క్షేమంగా ఇంటికి వచ్చే వరకు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుంటున్నారు. కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఇంటి నుంచి బయటకెళ్లాలంటేనే భయపడుతున్నారు. వీధి కుక్కలు ఉన్నట్టుండి ఒక్కసారిగా దాడులకు పాల్పడుతున్నాయి. కుక్క కాటుకు బలవుతున్న బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. పేటలో ప్రాణాపాయ సంఘటనలు జరుగుతే గాని వీధి కుక్కలపై సరైన చర్యలు తీసుకోవడంలో అధికారులు చర్య తీసుకునే అవకాశం ఎక్కడ కనబడటం లేదు. ఇట్టి విషయంలో మున్సిపాలిటీ అధికారులు, విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎవరినీ వదిలిపెట్టకుండా కుక్కలు దాడి చేస్తుండటంతో భయం భయంగా కాలం గడుపుతున్నామని పేట లోని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేసి, తర్వాత యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసి ప్రజలను రక్షించాలని,ఒక ప్రత్యేక వాహనం, సిబ్బందిని ఏర్పాటు చేసి కుక్కలకు బర్త్ కంట్రోల్ చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

## వానకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వాన కాలంలో సాగు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారు అచ్చంపేట పట్టణంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం మండల కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో వాన కాలంలో సాగుకు విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఏటా నాలుగు ఐదు లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. నకిలీ విత్తనాల చట్టం లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని వారన్నారు. రైతులందరికీ రుణాలు అందజేయాలని వారు కోరారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని, అప్పుడే రైతులకు దిగుబడి పెరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశానాయక్, అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్, బల్మూర్ మండల కార్యదర్శి శంకర్ నాయక్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు పార్టీ నాయకులు గుండె మల్లేష్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు కొని నష్టపోవద్దు : వ్యవసాయ అధికారి శంకర్ లాల్



**ఐజ మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు కొని రైతులు నష్టపోరాదని అయిజ మండల వ్యవసాయ అధికారి శంకర్లాల్ రైతులకు సూచించారు. శనివారం మండలపరిధిలోని యాపదిన్నె గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏఈఓ అరవింద్ అధ్యక్షతన నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు ఉండి. గుర్తింపు ఉన్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ఒరిజినల్ బిల్లు తీసుకోవాలన్నారు. పంట దిగుబడి వచ్చేంతవరకు బిల్లులు రైతుల వద్ద జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. లూజు విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని కొనుగోలు చేయరాదన్నారు. అలాగే ఎవరైనా రోజు విత్తనాలు అమ్మితే నాకు సమాచారం ఇవ్వాలన్నారు ముఖ్యంగా రైతులు పంటల దిగుబడి కొరకు రసాయన. ఎరువుల వాడకం తగ్గించాలన్నారు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేస్తే భూమి సారవంతం అవుతుంది పశువుల పేడ పచ్చి రొట్ట ఎరువులను అధికంగా వాడాలన్నారు రైతులకు సూచించారు. రైతుల కోసం 60 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఆయా గ్రామాల్లో ఏఈఓ లకు పట్టాదారు పాసుపుస్తకాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు ఇచ్చి జీలుగు విత్తనాలు కొనుగోలు చేసి పొలాల్లో సాగు చేసి కలియదునాలన్నారు. దీంతో భూమి సారవంతమై పంటలు దిగుబడి ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శనేశ్వర స్వామి సేవలో ఉజ్జయిని పీఠాధిపతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలలోని నందివడ్డెమాన్ గ్రామంలో గల శ్రీసార్ధ సప్త శనీశ్వర దేవాలయం లో శనివారం నాడు తెల్లవారుజామున ఉదయకాల సేవలో ఉజ్జయిని పీఠాధిపతి ఉజ్జయిని సదర్మ సింహ జగద్గురు సిద్ధ లింగ రాజదేశికేంద్ర శివాచార్య భగవత్పాదులు శనీశ్వర మహాస్వామి స్వామి వారికి ప్రత్యేక తిలతైలా అభిషేక పూజలు ఆలయ ప్రధానఅర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి,శ్రీశైలదేవస్థాన ఉప ప్రధాన అర్చకులు గవ్వమఠం శ్రీశైలం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పీఠాధిపతి స్వామి వారికి పూర్ణకుంభంతో ఆలయఅర్చకులు స్వాగతం పలికారు.పీఠాధిపతి స్వామి వారిచే నువ్వుల నూనె, జిల్లేడుపూలు, ఆకులు జమ్మిఆకు,నవధాన్యాలు, జలాభిషేక పూజలు స్వామి వారిచే విశేషంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మసూత్రముగల పరమేశ్వరుని నందీశ్వరుని దర్శించారు.ఈ ప్రాంత భక్తులు స్వామివారిని కోలిసిన వెంటనే జన్మ రిత్యా,గోచార రిత్యా ఉన్న అర్ధాష్టమశని,అష్టమశని, ఏలినాటిశని గ్రహదోష పరిహారం చెంది,విశేష ఫలితాలను శనీశ్వరస్వామివారు భక్తులకు అనుగ్రహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ మరియు గ్రామంలో నెలకొని ఉన్న దేవాలయాల విశిష్టతను వైభవం గురించి వివిధ భాషలో ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గవ్వమఠం ఉమ్మయ్య,శాంతి కుమార్, మల్లికార్జున్,జయంత్ సాయి సృజన్,విశ్వ ఆరాధ్య,ఆలయ చైర్మన్ వి. గోపాలరావు కమిటీ సభ్యులు అడ్వకేట్ వీరశేఖరచారి,ప్రభాకర్, పుల్లయ్య,గ్రామపెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పురోగతిని ఆన్లైన్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్లు, ఆర్డీవో లాగిన్‌కు వచ్చిన ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. ఆర్డీవో పద్మావతి, కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మక్తల్ మండల పరిధిలోని కర్ని ఉన్నత పాఠశాలలో మే 1 నుండి నిర్వహిస్తున్న ఖోఖో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం లో శిక్షణ పొందుతున్న 80 మంది బాలబాలికలలో, 40 మంది విద్యార్థులకు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు 10 వేల విలువచేసే క్రీడా దుస్తులను ఈ నెల 25న అందజేసినట్లు, ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కోచ్, పి ఈ టి బి.రూప శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బి .గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, బంగారు భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని, కోచ్ బి.రూప ఖో ఖో యన్.ఐ.యస్ కోచ్ అని, జాతీయస్థాయి క్రీడాకారిణి గా, ఆమె క్రీడల్లో మెరుగైన శిక్షణను, క్రీడా మెలకువలను నేర్పించి జాతీయ స్థాయి క్రీడలకు పంపగలరని ఈ సందర్భంగా ఆమెను బి.గోపాలం అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ,పి ఈ టి బి. రూప, జిల్లా టెన్నికైట్ ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి .రాము పి ఈ టిలు రమేష్, అమ్రేష్, అనిత, ఎన్నాబై మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన యూసుఫ్ 35 అనే యువకుడు గుండెపోటుతో శనివారం ఆకస్మిక మృతి చెందడంతో బాధిత కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్ 10 ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటూభానికి సంపాదించి పోషణ చేసే వ్యక్తి ఆకస్మిక వృత్తితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు యూసుఫ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని ఆయన అన్నారు ఆయన వెంట జడ్పిటిసి హరిచరణ్ రెడ్డి నాయకులు గంగనమోని రాములు, ఇండ్ల శ్రీనివాసులు, సలీం గిరిజా శంకర్ జహంగీర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### - ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో గోప రాములు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి.తను అందుబాటులో లేనందువలన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులచే వారి కుటుంబానికి. 5000. ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ. విష్ణువర్ధన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. గోపాల్. లక్ష్మీకాంత్ రెడ్డి. కేశవులు. బాలరాజ్. హనుమయ్య. అంజిలయ్య. పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతల విరాళం



**మదనాపురం , మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భారీ ఆంజనేయ స్వామి విగ్రహ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్నిభక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, జలాభిషేకాలు, అష్టోత్తర నామాలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ఎంకె కుర్మన్న కుటుంబ సభ్యులు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1లక్షా 51వేలు, కృష్ణ కుమార్ అనే యువకుడు రూ.21వేలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ తరపున ప్రధాన అర్చకులు గోపిస్వామి విరాళం అందజేసిన దాతలను శాలువాలతో సన్మానించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## లింగకారి పెద్ద విరోజి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్ జీ



**లింగాల, మేజర్ న్యూస్:** భూస్వామ్య దొరలను, పెత్తందారి వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచిన కామ్రేడ్ లింగాకారి పెద్ద వీరోజి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు హౌదేకారి ఆనంద్ జి అన్నారు. శనివారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ లింగాకారి పెద్ద విరోజీ పార్థివ దేహం పై సిపిఐ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఆదర్శ భావాలు ఉన్న కామ్రేడ్ లింగకారి పెద్ద వీరోజి పేదల పక్షపాతి అని, సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించడానికి ఎనలేని విధంగా కృషి చేశారని, సిపిఐ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ సమాజానికి ,సిపిఐ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సిపిఐ పార్టీ నుండి గతంలో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయంలో అంబట్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ గా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని గుర్తు చేశారు. దొరలకు, పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఐ నిర్వహించిన పోరాటాలలో ఆయన పాల్గొని, అనేక సమస్యలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి దోపిడీ వ్యవస్థ వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తి కామ్రేడ్ లింగాకారి పెద్ద విరోజి అని కొనియాడారు. ఆయన ఆశలను కొనసాగిస్తూ సిపిఐ పార్టీ ద్వారా భవిష్యత్తులో ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహించడమే లింగాకారి పెద్ద విరోజీకి నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని ఆయన అన్నారు. అంతిమయాత్రలో సిపిఎ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి తో పాటు జిల్లా సిపిఐ నాయకులు,వివిధ పార్టీల నాయకులు,పలు సంఘాల ప్రతినిధులు పాల్గొని సంతాపాన్ని ప్రకటించారు.

## రక్త దానం మహా గొప్పదానం : రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రక్తదానం మహా గొప్పదనం అని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అన్నారు. శనివారం హైదరాబాదులోని మైక్రాన్ టెక్నాలజీ కంపెనీ నానక్ రామ్ గూడ మరియు మాదాపూర్ బ్రాంచ్ లలో మహబూబ్నగర్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడొచ్చన్నారు. తలసేమియా బాధితులు సజీవంగా ఉండాలంటే వారికి తరుచుగా రక్తం అందించాలని, మహబూబ్నగర్ జిల్లాలో 173 మంది తలసీమియా బాధితులు ఉన్నారని తెలిపారు. యువత రక్తదానం చేయడంలో ముందు ఉండాలన్నరు. 216యూనిట్ల రక్తం ఇచ్చిన మైక్రాన్ టెక్నాలజీ కంపెనీ సిబ్బందిని అభినందించారు. రెడ్ క్రాస్ మెంబర్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి. బాబుల్ రెడ్డి, కార్యక్రమంలో మైక్రాన్ మెడికల్ ఆఫీసర్ స్మారిక, యోగేష్, అరుణ్ అనిల్, లత, స్టాఫ్ నర్స్ సునీత, టెక్నీషియన్లు,రెడ్ క్రాస్‌స్టాఫ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం తీయాలి

### - పోలీస్ అధికారులతో న్యాయమూర్తుల సమావేశం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వచ్చే నెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం తీయాలని జిల్లా న్యాయమూర్తి కె. కుష అన్నారు. శనివారం సాయంత్రం కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులలో ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి ఎక్కువ సంఖ్యతో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని పోలీసులను కోరారు. రాజీమార్గమే రాజమార్గమని, కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయం వృధా కాకుండా రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్క సహకరించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి కుష కోరారు. ఈ సమావేశంలో అదనపు ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి ఉదయ్ నాయక్, డిఎస్పీ సత్యనారాయణ, అడినపన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ త్రిపాఠి, ఎపిపిలు సృజన, భవాని, సిఐ భీంకుమార్, ఆయా స్టేషన్ల ఎస్ఐలు, కానిస్టేబుళ్ళు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవోపా సేవలు అభినందనీయం

### - వేసవి శిక్షణ శిబిరం ముగింపులో ఎంఈఓ మంజులాదేవి





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** అవోపా సేవలు ఎంతో అభినందనీయమని జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి ప్రశంసించారు. అవోపా జడ్చర్ల వారి ఆధ్వర్యంలో వేసవి సెలవులను పురస్కరించుకొని గత నెల రోజులుగా 2024-25 సంవత్సరానికి పదవ తరగతిలోకి వెళ్తున్న విద్యార్థులకు నిష్ణాతులైనఉపాధ్యాయులచే సబ్జెక్టులపై ముందస్తు తరగతులు నిర్వహించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం లను తెలుగు, ఇంగ్లీష్ మాంధ్యమ విద్యార్థులకు బోధించారు. ఈ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశాన్ని శనివారం స్థానిక చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అవోప ఫైనాన్స్ సెక్రటరీ కందికొండ శ్రీనివాసులు, జడ్చర్ల ఎం ఈ ఓ మంజుల దేవి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మీ శివకుమార్ హాజరై ఇలాంటి శిక్షణ శిబిరాన్ని రాష్ట్రంలో కేవలం జడ్చర్ల అవోప వారు గత 13 సంవత్సరాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అవోప అధ్యక్షులు ఎలిశెట్టి మురళీ కృష్ణ, కార్యదర్శి శివకుమార్, మాజీ అధ్యక్షులు నరసింహ స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారికి బట్టలు అప్పగింత





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1224 మంది విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు 2 జతల చొప్పున కుట్టడానికి మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మహిళ సంఘాల్లో ఉన్న టైలర్ సభ్యుల ద్వారా కుట్టించడం జరుగుతుందని ఎంఈవో శంకర్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఎంఈఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ వచ్చే నెల పాఠశాలల పునప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని మహిళ సంఘం టైలర్ సభ్యులకు సూచించారు. ఆనంతరం ఏపీఎం బాలచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంఘాల్లో ఉన్న టైలర్ సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేయడం జరుగుతుందని అన్నారు. టైలర్లకు రెండు జతలకు కలిపి ప్రభుత్వం రూ.100 ఇవ్వనున్నట్లు అన్నారు. అంతకముందు మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం కుట్టుమిషన్ కేంద్రాన్ని డీపీవో నర్సింహులు, ఎంఈవో శంకర్ నాయక్, ఏపీఎం బాలచందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు, వివోఏలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శేరి అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని పడమటి తండాకు చెందిన ఆరుగురు కొర్ర గోపాల్, లాలు, అంజా, పెద్ద అంజా, లక్ష్మణ్, బాల్యలు ఈనెల 22న వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఆదేశానుసారం ఆయన తండ్రి చల్లా రాంరెడ్డి ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి ఒకొక్కక్కరికి రూ. 5వేల చొప్పున మొత్తం నగదు రూ. 30 వేలు ఆర్థిక సహాయం చేశారు.

## ఊరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి మేజర్ న్యూస్ :** కేశంపేట గ్రామానికి చెందిన కంకెల్ల మల్లేష్ వయసు 24 సంవత్సరాలు గల వ్యక్తి తన బాబాయ్ అయిన నాగరాజు దగ్గర పెరిగాడు. అయితే గత కొంతకాలంగా తన ప్రేమ వివాహంపై ఇంట్లో వాళ్ళు మందలించడంతో మనస్థాపనకు గురైనాడు. బాబాయ్ వాళ్ళు వేరే ఊర్లో తేరుకు వెళ్లగా మధ్యాహ్నా సమయంలో ఇంటి లోపల ఉరి వేసుకొని చనిపోయాడు. తన బాబాయి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రెవల్లి పోలీస్ ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగుమందు తాగి మహిళా బలవన్మరణం



**రేవల్లి మేజర్న్యూస్:** రేవల్లి గ్రామానికి చెందిన తప్ప బంగారమ్మ 43 సంవత్సరాల మహిళా తన భర్త వెంకటస్వామి ఇరువురు తరచుగా గొడవపడేవారు, అదేవిధంగా శుక్రవారము సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇరువురు ఇద్దరు భార్యాభర్తలు కూలి డబ్బుల విషయంలో కూడా గొడవ పడగా, భర్త డబ్బులు లేవని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి భార్య తనతో నేను పురుగుల మందుతాగాను నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్ళు అని చెప్పడంతో వెంటనే వెంకటస్వామి, తన భార్య బంగారమ్మను రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చరు, చికిత్స పొందుతూ తెల్లవారుజామున సమయంలో మరణించింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారని, కొడుకు ఆంజనేయులు ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసినట్టు రెవల్లి ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. అలాగే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్టు చెప్పారు.

## పిడుగు పడి పశువు మృతి



**వెల్దండ.** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నుండి రాత్రి వరకు విచిన గాలులు. వర్షం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన ద్యాప చంద్రారెడ్డి చంద్రారెడ్డి కి చెందిన పశువు పిడుగు పడి మృతి చెందింది. పశు వు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా పలువురి రైతుల పశువులు కోల్పోతున్నారని ప్రభుత్వపరంగా వీరికి ఆర్థిక సహాయం అందించాలని మండల రైతులు కోరుతున్నారు

# సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

## : సిఐటియు రాష్ట్ర నాయకులు గోపాల్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శనివారం సిఐడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలు అంశంపై ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందని. పెట్టుబడుదారుల లాభాలే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. పని గంటలు పెంచి కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. యాజమాన్యాలే కార్మిక సంఘాలను శాసించే స్థాయికి పాలకులు యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కురుమూర్తి, చంద్రకాంత్, గాలన్న, రాజకుమార్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ నారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబ్పేట మేజర్న్యూస్:** నవాబ్పేట మండలపరిధిలోని తీగలపల్లి గ్రామానికి బీఆరెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నారాయణ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల అమలుపై తమ గ్రామంలో పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తామని గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుకు కృషి చేస్తామని వైస్ ఎంపీపీ నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీమయ్య చెన్నయ్య భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకై నడుం బిగించిన ఎస్ఐ





**ఐజ మేజర్ న్యూస్ :** పట్టణ ఎస్సై విజయ్ భాస్కర్ శనివారం ప్రజల రక్షణకై నడుం బిగించాడు అయిజ గద్వాల్ రోడ్డు నందు భారత్ మాల సిక్స్ లైన్స్ దగ్గర అనేక చోట్ల చాలా లోతుగా గుంతలు పడ్డాయి వాహనదారులు ఎన్నోమార్లు ప్రమాదాలకు గురైన సంగతి తెలుసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ స్పందించి ప్రమాదం జరగకుండా నివారించేందుకు పెద్ద ఎత్తున అ గుంతలకు మొరం వేయించి డోజర్ తో చదును చేయించాడు ఈ విషయమై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రి వేళల్లో గుంతలు పడిన రోడ్డుమీద వాహనదారులు ప్రమాదాల గురై వికలాంగులుగా మారారని అలాగే కొన్ని సందర్భాల్లో ఆ రూట్లో ప్రాణాలు విడిచిన వైనం చూసాము ఇలాంటి సేవ చేసేందుకు ముందుకు వచ్చిన ఆయనను పలువురు అభినందించారు. ఆయన వెంట ఏ ఎస్ ఐ జయన్న తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్లో మెరిసిన వనపర్తి జిల్లా వాసి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో భాగంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్లో సింగిల్స్, డబుల్స్లో గంధం సంతోష్ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గంధం విష్ణుమూర్తి, లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు సంతోష్ హైదరాబాద్ లోని ప్రముఖ బ్యాడ్మింటన్ సెంటర్లో కోచింగ్ తీసుకుని తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో ఎన్నో బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన అండర్ 17, 19 బ్యాడ్మింటన్ పోటీలలో సత్తాచాటి ప్రతిభ కనబరిచడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పలువురు అభినందించారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న యూజీ పరీక్షలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ప్రశాంతంగా యూజీ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎల్ ఎన్ ఆర్ ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, శాంతి నగర్ పరీక్షా కేంద్రంలో రోజు ఉదయము %××% సెమిస్టర్ పరీక్షకు 185 విద్యార్థులకు గాను 167 మంది ,మధ్యాహ్నం 175 విద్యార్థులకు గాను 168 మందివిద్యార్థులు హాజరయ్యారని,25 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ డా %ా% రవికుమార్ అన్నారు.

# లూజ్ విత్తనాలు కొనకండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లేకల్ కొంకల గ్రామాలలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాధా నిర్వహించారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ అధికారి మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచిలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరనే విత్తనాలు తప్పనిసరిగా రసీదు కూడా తీసుకోవలెను. ఎవరైనా గ్రామాలలో విత్తనాలు అమ్ముతుంటే మాకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోఏఈఓరవీందర్ రెడ్డి విమల రైతులు పాల్గొన్నారు.

# వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ప్రధానం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామానికి చెందిన వెన్న ఈశ్వరప్ప ప్రభుత్వ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని గత కొన్ని ఏళ్ల నుంచి అర్బన్,రూరల్ ఏరియాలలో పేద ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవాను గుర్తించి మదర్ థెరిస్సా యూనివర్సిటీ ఆస్ట్రేలియా వారు శనివారం బెంగళూరు లో వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎలైట్,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చార్టర్డ్ సెక్రటరీగా, మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస శిక్షకునిగా,రాష్ట్ర వీరశైవ లింగయత్ గౌరవ అధ్యక్షునిగా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దామరగిద్ద మండలంలో పర్యటించిన కలెక్టర్





**నారాయణపేట, మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం జిల్లాలోని దామరగిద్ద మండలంలో పర్యటించారు. మండలంలోని ఉడ్మల్ గిద్ద, కాన్ కుర్తి బాలికల ప్రాథమిక పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, లోకుర్తి, ఆశన్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యవారిపల్లి పాఠశాలతో పాటు దామరగిద్ద మండల కేంద్రంలోని సి పి ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నెలాఖరులోపు పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద మండల మహిళ సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫాం ల స్టిచ్చింగ్ ను పరిశీలించారు. యూనిఫాంలను వీలైనంత తొందరగా కుట్టాలని మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎంపీడీవో, పీఆర్ ఏ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# గొంతు వాపు టీకాల పంపిణీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** ఆరోగ్య వంతమైన పశు సంపద కోసం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని మండల పశు వైద్య అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. 25.న శనివారం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామం లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొంతు వాపు, జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు 41మంది రైతులు ఎద్దులు, ఆవులు 96, గేదెలు 128 మొత్తం 224పశువుల కు చేయనైనది. రైతులు పొలాలు, పంటలు సాగు తో పాటు ప్రతీ ఒక్కరూ పశు సంపద ను పెంచుకొని ఆర్థికము గా ఎదగాలన్నారు. ప్రకృతి సహకరించక పంటలు దిగుబడి లేక నష్టం కలిగినా పశువుల సంపద ద్వారా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (%ఎశ్రీశీ)జూ%. వరప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ (%ాయిఖ%) లతీఫ్, ఓ ఏస్ రవి కిరణ్ పాల్గొన్నారు.

# అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు, అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలని కిసాన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శాంతినగర్ లోని కొందరు డీలర్లు ఎమ్మార్పీ రేటకంటే అధిక ధరలకు అమ్ముతున్నారు అని అన్నారు. యూఎస్ కంపెనీకి చెందిన 7067 అనే పతి రకాన్ని 864 రూపాయలకు ఇవ్వాల్సింది పోయి 1500 నుంచి 1800 రూపాయలకు అమ్ముతున్నారని ఆయన అన్నారు. అధిక ధరలకు అమ్ముతున్న మన గ్రోమోర్ కంపెనీ పై వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. డిమాండు ఉన్న కంపెనీలను తీసిపెట్టి డిమాండ్ లేని కంపెనీలను రైతులకు అంటగడుతున్నారని అన్నారు. సీజన్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మవచ్చు అనే ఉద్దేశంతో ఇలా డీలర్లు చేస్తున్నారని ఆవేదన చెందారు. సమావేశంలో పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి,బతుకన,పచ్చర్ల కుమార్,లక్ష్మీపతి, సుధాకర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని

# ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి



**చారకొండ,, మేజర్న్యూస్:** ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు మెడికల్ కిట్లు మంచినీళ్లు టెంట్లు దూర ప్రాంతాల్లో ఉన్న పని ప్రదేశానికి వాహన సౌకర్యం కల్పించాలని అన్నారు. కూలీలకు భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని కూలీలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రేపు చిత్రలేఖన పోటీలు

**పాలమూరు మేజర్ న్యూస్ :** స్ఫూర్తి సామాజిక సేవ యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల స్వరాలహరి కల్చరల్ అకాడమీ సంస్థలో ఈ నెల 27న ఉదయం 9 గంటలకి, 1వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులకి చిత్రలేఖనంలో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్రలేఖన పోటీల్లో ఆసక్తి కలిగిన విద్యార్థులు తమతోపాటు చిత్రలేఖన పోటీలకి అవసరమైన పరికరాలని తెచ్చుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. చిత్రలేఖన పోటీల్లో ఆసక్తి కలిగిన వారు 9553811361, 9490205212 సంప్రదించాలన్నారు.

## ఎల్ఓసి లెటర్ అందజేత



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన బి. గోవర్ధన్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 1.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ఎల్ఓసి లెటర్ ను గద్వాల జిల్లా కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, బండి చిన్న తిమ్మన్న, బిజ్వారం గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 28 నుండి సార్వత్రిక డిగ్రీ పరీక్షలు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరం 1వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 28 నుండి ప్రారంభమవుతాయని ఎం వి ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి మరియు రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ సమీప ఆన్లైన్ సెంటర్లలో వెబ్సైట్ నుండి తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్తోపాటు, ఐడెంటిటీ కార్డు మరియు ఏదేని గుర్తింపు కార్డు కచ్చితంగా తమ వెంట తీసుకురావాలని లేనిచో పరీక్షలకు అనుమతించబడరని తెలిపారు. సెల్ఫోన్ , ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షకు అనుమతించబడవని తెలిపారు.

## చిన్న వర్షాలకి చెరువుల మారుతున్న పాఠశాల ప్రాంగణం



**ఐజ మేజర్ న్యూస్ :** చిన్న చిన్న వర్షాలకి పట్టణంలోని బాలుడు ఉన్నత పాఠశాల చెరువు లా మారి పోతుంది. నీటి మడుగులతో నిండి పోయి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 600మంది విద్యార్థులు ఇక్కడ చదువుతారు. వందలాది మందికి విద్యను అందించింది ఈ పాఠశాలలో నాయకులు ప్రజా ప్రతి నిధులు అందరూ ఇక్కడ చదివిన వాళ్ళే. పార్లమెంట్ అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికలు వస్తె 10పోలింగ్ కేంద్రాలు ఇక్కడే ఏర్పాటు చేస్తారు. ఇంతటి గొప్ప పాఠశాలను అధికారులు పట్టించుకోవడంలేదు. పూర్వ విద్యార్థులు పట్టించు కోలేదు. ప్రస్తుత ప్రజా ప్రతి నిధులు పట్టించు కోరు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఎవరికి పట్టింపు ఉండదు. అందుకే వీటి పరిస్థితి ఇలావుంది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు చాలా మంది దృష్టికి ఉపాధ్యాయులు తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది స్పందన లేదు. 30 ట్రిప్పుల మట్టి వేస్తే అంత బాగుంటుంది. అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా నైనా మట్టి వేయించాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఇంజినీర్ను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# సి.యం.ఆర్ ధాన్యం గడువులోగా ఇవ్వని మిల్లర్లు డబ్బులు కట్టాలి

## - మిల్లర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రబీ 2020-21, ఖరీఫ్ 2021-22కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి. ఐకి నిర్ణీత గడువులోగా ఇవ్వని మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2020-21, ఖరీఫ్ 2021-22కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ.కు సకాలంలో ఇవ్వనందున తీసుకున్న ధాన్యంకు సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని కరాఖండిగా తేల్చి చెప్పారు. 2022-23, 2023-24 కు సంబంధించి మిల్లర్ల నుండి ఇవ్వాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతపదికన ఎఫ్.సి.ఐకి అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వరి ఇచ్చినందున మిల్లు ఆడించి బియ్యం ఇవ్వాల్సిన బాధ్యత మిల్లర్ల పై ఉందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, డి.యం. సివిల్ సప్లై ప్రవీణ్, మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## - బాలానగర్ వ్యవసాయ అధికారి ప్రశాంత్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యతలేని నాసిరక విత్తనాలు ఎరువులను వీక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని బాలనగర్ మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ హెచ్చరించారు శనివారం బాలానగర్ మండల వ్యవసాయ కార్యాలయంలో మండల అధికారి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన డీలర్ల సమావేశానికి వివిధ గ్రామాలకు చెందిన విత్తన దుకాణాల యజమానులు హాజరయ్యారు వానాకాలం 2024పై అవగాహన సదస్సులో విత్తన డీలర్లకు, రైతులకు వ్యవసాయ అధికారి పలుసలహాలు సూచనలు చేశారు మండలంలో నాసిరకం విత్తనాలు విక్రయించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులను పలు సూచనలు చేశామని రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం విత్తన దుకాణ యజమాన్యం తప్పకుండా రసీదు ఇవ్వాలని రైతులకు నాసిరకం విత్తనాలతో పాటు యూరియా లూజు విత్తనాలు అమ్మితే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి ప్రశాంత్ హెచ్చరించారు మండలంలో 8 విత్తన దుకాణాలు ఉన్నాయని డీలర్లు రైతుకు విక్రయించే విత్తన విక్రయాలను రిజిస్టర్ లో పొందుపరచాలని మండలంలో ఎవరైనా నాసిరకం విత్తనాలు విక్రయిస్తే మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు,

# పోలీస్ వాహనాల కోసం వాటర్ సర్వీసింగ్ కేంద్రంను ప్రారంభించిన ఎస్పీ






**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** శనివారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని పోలీస్ వాహనాలను సర్వీసింగ్ చేయడానికి, వాటి పరిశుభ్రత కోసం వాహనాల సర్వీసింగ్ ర్యాంప్ ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజ కార్యక్రమం నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు. అనంతరం పోలీసు వాహనానికి సర్వీసింగ్ మిషన్ ద్వారా వాటర్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు వాహనాలకు ఎలాంటి రిపేర్లు ఉండకుండా చూడాలని వాహనాలు ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎంప్టీ సెక్షన్ కు పంపించి మరమ్మతులు చేయించి కండిషన్లో ఉంచుకోవాలని, పోలీసు వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఈ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను వాహన డ్రైవర్లు సద్వినియోగం చేసుకొని పోలీసు వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు నాగేంద్రుడు, రియాజ్ హుల్ హక్, డిఎస్పీలు లింగయ్య, మహేష్, సిఐలు, ఎస్ఐలు, ఏంటి ఆర్ఎస్ఐ శివ శంకర్, ఏంటి డ్రైవర్స్, ఆర్మడు రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

# రిషికుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్‌న్యూస్:** మంజునాథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం సందర్భంగా హైద్రాబాద్ రవీంద్ర భారతిలో నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామానికి చెందిన రిషి కుమార్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్నందుకు మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ రిషి కుమార్‌ను అభినందించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ఇంకా ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలి అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకిటి కారంపొడి శ్రీనివాస్,కావలి తాయప్ప, నాగేశ్వర్ రావు, తమ్మప్ప, రాకేష్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన

విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456